


ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

గురువారం 10 జూలై 2025 పేజీలు : 10


## నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై09:నారాయణపేట జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

# జనరల్ ఆస్పత్రులకు కొత్త అధిపతులు




పాలమూరు: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, జనరల్ ఆస్పత్రులకు కొత్త అధిపతులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నారాయణపేట జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా కాకతీయ మెడికల్ కళాశాలలో రేడియో థెరఫి విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సి.సంజీవ్‌కుమార్‌ను నియమించారు. అదే విధంగా గాంధీ మెడికల్ కళాశాల పిడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ కె.నాగార్జున గద్వాల జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా, మహేశ్వరం మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డా.మహబూబ్‌ఖాన్‌ను గద్వాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. వికారాబాద్ మెడికల్ కళాశాల జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ పి.మల్లిఖార్జున్ వనపర్తి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, నిజామాబాద్ మెడికల్ కళాశాల పిడియాట్రిక్ ప్రొఫెసర్ టి.ఉషారాణి నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యారు. సంగారెడ్డి కళాశాల ఈఎన్‌టీ విభాగం ప్రొఫెసర్ శోభన్‌బాబును వనపర్తి జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమించారు.

## పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి



:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన



## శ్రీశైలం నుండి సాగర్‌కు కృష్ణమ్మ పరుగులు

జులై 09ప్రజా జ్యోతి శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేయడంతో నాగార్జున సాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 531.40 అడుగులకు చేరింది.నీటి నిల్వ సామర్థ్యం 312 లు ఉండగా,ప్రస్తుతం 171 టీఎంసీలకు చేరింది.అటు శ్రీశైలంలో 4 గేట్లను 10 అడుగుల మేర ఎత్తివేసి 1.06 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,85,781 క్యూసెక్కుల నీరు వస్తోందని అధికారులు తెలిపారు.

# జర్నలిస్ట్ లకు అన్ని విధాల సహకరిస్తాం

మీరు కోరిన కోర్కెలే కాదు బోనస్ కోరికలు కూడా తీరుస్తాం

త్వరలో మీ ఇంటి గృహప్రవేశాలు చేసుకుందాం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి




**మహబూబ్ నగర్ జూలై 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జర్నలిస్టులకు అన్ని విధాలుగా సహకరిస్తామని మీ న్యాయ మైన డిమాండ్ ల తో పాటు బోనస్ డిమాండ్లను కూడా తీరుస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17 రోజులుగా నిర్వహిస్తున్న రిలే దీక్షల విరమణ కోసం ప్రభుత్వం తరపున దీక్ష శిబిరానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత పదిఏండ్లు గా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టుల మధ్య గొర్రెలు మధ్య పోటీ పెట్టినట్లుగా చిచ్చుపెట్టి చనిపోయిన వాటిని కోసుకుని తినే విదంగా కుటిల రాజకీయం చూపించి తన పబ్బం గడుపుకున్నాడని, ఒక్కో ఇంటికి 3 మూడు పట్టాలు ఇవ్వడమే కాకుండా ఎన్నికల రోజు ఓట్ల కోసం వరుసలో నిలబడ్డ వారికి సైతం పట్టాలు పంపిణీ చేసిన నీచమైన చరిత్ర శ్రీనివాస్ గౌడ్ దని విరుచుకు పడ్డారు. పాలమూరు ప్రశాంతతకు పిచ్చి పెట్టి పేద ప్రజల మధ్య విభేదాలు సృష్టించి భయభ్రాంతులకు గురిచేసిన శ్రీనివాస్ గౌడ్ పై ఎన్నికల్లో సౌమ్యుడు స్వార్థం లేని నిబద్ధత కలిగి నిబద్ధత కలిగిన నాయకుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డినీ గెలిపించడంలో మీ పాత్ర కీలకమని మిమ్మల్ని సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు రానున్న రోజులు ఇదే పోరాటస్ఫూర్తితో దుర్మార్గ పాలనను అంతమొందిచిన గత చరిత్ర స్మృతులను కూడా ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ చైతన్యపరుస్తు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులో కడుపు కట్టుకొని ఎన్నికల్లో సహకరించి ఎన్ఎం గెలుపుకు కృషి చేశారన్నారు నిజాయితీ ని పద్ధతులతో పనిచేస్తూ ఈనాడు పిట్టగూడు లాంటి ఇండ్ల కోసం రోడ్డు ఎక్కడం చాలా బాధాకరమని వారి బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ విషయంపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి వారి డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించమని చెప్పడం జరిగిందని అందుకు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ సిరాజ్ కాద్రి , జర్నలిస్టు నాయకులు అశోక్ కుమార్, విజయకుమార్, సుందర్ చారి, రవీందర్, బాలరాజు, రఫీ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు బాధితులకు

## కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ :** కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయు. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం. బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారని అన్నారు. కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధితులకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అధికారుల నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది.. కల్తీ నివారించాల్సిన వారు పట్టించుకోవడం లేదు. పది వేల కోట్లు ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లు అయ్యింది. ఎక్కువ అమ్మాలని డిపార్ట్మెంట్ ఒత్తిడి తెస్తుంది. ఎక్సైజ్ మీద వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## భలే చౌక బేరం...

## సగానికి కార్లు...

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు.ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు. కోర్టు ఆదేశాల తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఈ పాత వాహనాలకు ఇంధనం పోయడంపై కూడా నిషేధం విధించింది. అంటే, జూలై 1 నుంచి ఈ వాహనాలు రోడ్లపైకి రాకూడదు. అయితే, వ్యాపారులు, సామాన్య ప్రజలు దీనిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్ ను ఈ ఆంక్షలను తొలగించమని కోరింది. అయినప్పటికీ వ్యాపారులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు తమ పాత కార్లను కేవలం పావు వంతు ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని అక్కడ వ్యాపారులు చెబుతున్నారు. ఉదాహరణకు, గతంలో రూ.6-7 లక్షలకు అమ్ముడైన లగ్జరీ సెకండ్ హ్యాండ్ కార్లు ఇప్పుడు రూ.4-5 లక్షలకు కూడా అమ్ముడుపోవడం కష్టంగా మారిందని తెలిపారు.పాత వాహనాలను సాధారణంగా పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటారు. కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల కొనుగోలుదారులు కూడా బేరం ఆడుతున్నారు. ఎందుకంటే వారికి ఢిల్లీలో ఉన్న పరిస్థితి గురించి తెలుసు. కరమ్ బాగ్, ప్రీత్ విహార్, పీతంపుర, మోతీ నగర్ వంటి ప్రాంతాల్లో 1000 మందికి పైగా వ్యాపారులు సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యాపారులకు భారీ నష్టాలు వస్తున్నాయి.

వ్యాపారులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీ నుంచి పాత వాహనాలను వేరే రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఈ సర్టిఫికేట్ తప్పనిసరి. గతంలో ఈ ప్రక్రియ సులువుగా ఉండేది.. కానీ ఇప్పుడు ఆలస్యం, టెక్నికల్ సమస్యలు పెరిగాయి. మొత్తం మీద, పాత వాహనాలపై పెట్టిన ఆంక్షలు ఢిల్లీ సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి.

## మెరా 100 మంది పోలీసులతో సమానం

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జులై 09** ప్రజా జ్యోతి ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజినపల్లి, తిమ్మాజిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జిల్లా ఎస్పీ రఘునాథ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, క్రైమ్ డిటెక్షన్లో కెమెరాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటులో సహాయ సహకారాలు అందించిన బిజినపల్లి మరియు తిమ్మాజీపేట ధాతలను ఎస్పీ , ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రమణ రావు, డిఎస్పి బుర్రి శ్రీనివాస్, సిఐ అశోక్ రెడ్డి, బిజినపల్లి ఎస్సై శ్రీనివాసులు, తిమ్మాజిపేట ఎస్సై హరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులపై కత్తులతో దాడి



**గద్వాల(ప్రజా జ్యోతి) జులై 09:** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణంలో ప్రభుత్వ కళాశాల ఆవరణలో పాత కక్షలతో ఇద్దరు విద్యార్థులపై కత్తులతో దాడి ఒకరి పరిస్థితి విషమం,మరొకరికి గాయాలు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భాధితుల బంధువులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చందాపూర్ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చందాపూర్ గ్రామానికి గల రోడ్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం భూమి పూజ చేశారుఓఖీఖీ నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయం తో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.వనపర్తి నియోజక వర్గ పరిధిలోని ప్రతి

# నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి





**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్** నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై09:నారాయణపేట జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతున్న కొత్తపల్లి మండలం ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు.మండల కాంప్లెక్స్ బేస్ మెంట్ కంటే ఇటీవల వేసిన బీటీ రోడ్డు ఎత్తు కావడంతో కాంప్లెక్స్ భవనం కిందకు అవుతుందని, రోడ్డుకు సమాన ఎత్తులో కాంప్లెక్స్ భవన బేస్ మెంట్ ను పెంచాలని అధికార పార్టీ నాయకులు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారిని కోరారు.దీనిపై స్పందించిన కలెక్టర్ బేస్ మెంట్ ఎత్తు పెంచడం వీలవుతుందా అని పంచాయతీరాజ్ అధికారులు అడిగారు. నిబంధనల ప్రకారం ఎత్తు పెంచడం కుదరదని అధికారులు స్పష్టం చేశారు. సమీపంలోనే చెరువు ఉందని, ఆ చెరువు నీళ్లు కూడా మండల కాంప్లెక్స్ ఆవరణలోకి వచ్చే అవకాశం ఉందని నాయకులు చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల రిపోర్ట్ తీసుకోవాలని, పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలిపి పరిష్కార మార్గం చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ సంతృప్తి గుండుమల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫైలెట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 129 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, దాదాపు 40 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. వాటిలో ఆరు ఇండ్ల నిర్మాణాలు స్లాబ్ దశ కూడా పూర్తయ్యాయి. 80 శాతం పనులు పూర్తయిన నాలుగు ఇందిరమ్మ ఇండ్ల లోకి వెళ్లిన కలెక్టర్ మిగతా గ్రామాలతో పోలిస్తే ఇక్కడ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతున్నాయని లబ్ధిదారులను ఆమె అభినందించారు. గ్రామంలో ప్రారంభం కానీ మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరగా మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన కొత్తపల్లి మండలం భూనేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న కొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెరగాలని, నిర్మిత గడువు లోపు కళాశాల భవన నిర్మాణం పూర్తి కావాలని ఆమె ఆదేశించారు. భూనేడు జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అప్పుడే ప్రారంభం కావడంతో విద్యార్థుల వద్దకు వెళ్లిన కలెక్టర్ భోజనం నాణ్యతగా ఉందా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వారంలో ఎన్ని సార్లు గుడ్లు ఇస్తున్నారని ఆరా తీశారు. పాఠశాలలో గతేడాది ఉత్తీర్ణత శాతం కంటే ఈ సారి మెరుగు పరచాలని హెచ్ ఎం కు సూచించారు. పాఠశాలలో ఈ సారి విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని ప్రశ్నించగా గతేడాది 426 మంది విద్యార్థులు ఉండగా ఈ సారి 438 మంది విద్యార్థులు ఉన్నారని హెచ్ ఎం కలెక్టర్ కు తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో కొత్తపల్లి , గుండుమాల్ తహాసీల్దార్లు జయ రాములు, భాస్కర స్వామి, గుండుమల్ ప్రత్యేక అధికారి రెహమాన్, పీ ఆర్ డీఈ విలోక్, ఆయా మండలాల ఎంపీవోలు, సంబధిత అధికారులు పాల్గొన్నారు.


## భవిష్యత్తు బాగు కోసం పుడమి నాయకులను తయారు చేద్దాం

:జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై09:**స్కూల్ ఎర్త్ క్లబ్స్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ జాజాపూర్ పాఠశాలలో ఔషధ వనాన్ని ఏర్పాటు చేశారు.డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఫీ యుద్దీన్ మాట్లాడుతూ ఔషధ మొక్కల విలువల గురించి ఉపయోగించే పద్ధతి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఔషధ మొక్కలు ఉండాలని వాటి విలువలు తెలుసుకోవాలని చెప్పారు.ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, నీటి విలువ గురించి తెలుపుతూ సి జి ఆర్ బృందం వివరించారు,అనంతరం పాఠశాలలో నిర్మించిన ఇంకుడు గుంత నిర్మాణాన్ని ఏ విధంగా నిర్మించాలనే పద్ధతిని విద్యార్థులకు వివరించారు.పాఠశాలకు తులసి అలోవెరా గోరింటాకు లెమన్ గ్రాస్ బ్లాక్ టర్మిక్ శంఖ పుష్ప అశ్వగంధం సరస్వతి కిడ్నీ టీ ప్లాంట్ నల్లేరు వివిధ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుభారతి, విజయ మధుసూదన్ రావు ప్రతాప్ నిర్మల శశిరేఖ నర్సింలు ఉపాధ్యాయుల బృందం, సిజిఆర్ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ , బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొండారెడ్డి మనుమడి డోలారోహణ పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు..



**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు , గుడిబండ గ్రామ మాజీ సర్పంచ్ కొండారెడ్డి మనుమడి డోలారోహణ కార్యక్రమంలో బుధవారం బి ఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినరు. దేవరకద్ర మండల బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి ఉస్కిల వెంకట్రాములు, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్ రాజ్, మాజీ సర్పంచ్ బల్సుపల్లి శంకర్, బండ హన్మి రెడ్డి, నరేష్ ముదిరాజ్, మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్, పాషా, అస్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై ఎమ్మెల్యే అనుచిత వాక్యాలు చేయడం సరైన పద్ధతి కాదు..

మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలచందర్ గౌడ్



**దేవరకద్ర జులై 9 ప్రజాజ్యోతి** మాజీశాసనసభ్యులు ఆ ల వెంకటేశ్వర రెడ్డి పై స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడము ఇది సరైన పద్ధతి కాదని ఇంక ముందు అలాగే చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని కౌకుంట్ల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర గౌడ్ అన్నారు. బుధవారము ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 18 నెలలుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేసిన పరిపాలనపై వివరణ ఇస్తూ... ఇంకోసారి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి ని అనుచితంగా మాట్లాడితే ఖబడ్దార్ జిఎంఆర్ అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వము వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా ఇప్పటికీ మన ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు శూన్యమని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హయం లోనే నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ పాలన పాత సీసాలో కొత్త సార అన్నట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గాండ్ల శ్రీకాంత్ , ఎంపీపీ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి , కురుమూర్తి స్వామి మాజీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి , షేక్ అబ్దుల్ జాకీర్,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి , ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ విజయ్, జనరల్ సెక్రెటరీ కురువ రవి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బంటు రాజు కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన ముఖ్య నాయకులు అన్ని గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ మీద కనీసం అవగాహన లేని ఎమ్మెల్యే జీఎంఆర్..

మాజీ మంత్రిని మాజీ ఎమ్మెల్యే ను విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదు..



**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** ఇరిగేషన్ పైన స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎలాంటి అనుభవం కానీ అవగాహన గాని ఏమాత్రం లేదని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావును, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి ని విమర్శించే అర్హత ఎమ్మెల్యే జిఎంఆర్ కు లేదని నాయకులు అన్నారు. బుధవారము మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడారు. నీకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని విమర్శించే హక్కు ఎక్కడిది? అని నాయకులు ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. 100 నువ్వు గఫ్లత్ లో గెలిచిన ఎమ్మెల్యే వే కనీసం సర్పంచ్ పదవి పైన కూడా అవగాహన,అనుభవం లేని నువ్వు 9 సార్లు ఎమ్మెల్యే,3 సార్లు మంత్రి పదవి చేసిన హరీష్ రావు ని,సుధీర్గ రాజకీయ ప్రస్థానం కలిగి,జడ్పిటిసి చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జడ్పిటిసి పదవికి రాజీనామా చేసి, కెసిఆర్ వెంబడి నడిచి ఉద్యమంలో కొట్లాటి తెచ్చుకున్న తెలంగాణ లో పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా ప్రజల ఆదరణ పొందిన గొప్ప నాయకుని గురించి అత్యుత్సాహం తో మాట్లడటం నిజంగా నీ వెర్రితననికి నిదర్శనము అని నాయకులు అన్నారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి ఎం చేశాడో దేవరకద్ర ప్రజానికని చాలా బాగా తెలుసు తెలంగాణ రాష్ట్ర చరిత్ర లోనే ఏకంగా ఒకే నియోజకవర్గంలో 30 చెక్ డ్యామ్ లు నిర్మించిన ఘనత ఒక్క ఆల కే దక్కుతుందని నాయకులు తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టి దేవరకద్ర రైతుల కన్నీలు తుడుచేందుకు పెద్దసారు కేసీఆర్ ఒప్పించి మెప్పించి దేశంలో ఎక్కడ లేని చూడని విధంగా కరివెన(కురుమూర్తిరాయ ప్రాజెక్ట్)సాధించి కార్య సాధకుడు అని నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉన్న పది సంవత్సరాల కాల వ్యవధిలో పార్టీలకు అతీతంగా ఎన్నో వందల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,ఎల్ ఓ సి కాపీలను అందజేసిన గొప్ప మనసున్న నాయకుడు అని నాయకులన్నారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ఒక్క దేవరకద్ర నియోజకవర్గానికి అధ్యధికంగా ఆడబిడ్డలకి పెళ్లి అయిన మూడు నెలలలోనే కల్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చిన నాయకుడు ఆల వేంకటేశ్వర రెడ్డి అని నాయకులు చెప్పారు. యువతకు చేదోడుగా నిలిచేందుకు కృషి చేసి దళిత బంధు,బిసి బంధు,మైనార్టీ బంధులు ఇచ్చి వాళ్లకు ఆడంగా నిలిచిన అపత్బాంధవుడు ఆల వెంకటేశ్వర రెడ్డి అభివృద్ధి నోచుకొని దేవరకద్రను బీటీ రోడ్లతో,బ్రిడ్జులతో,సిసి రోడ్లతో నడవడానికి ఇబ్బంది పడుతూ కనీసం నడక దారి లేని తండాలకు బీటీ రోడ్లు,24 గంటల కరెంట్,ఇంటి ఇంటికి నల్ల నీళ్ళు తో అభివృద్ధి పథంలో నడపిన మహానాయకుడు ఆల వెంకటేశ్వర రెడ్డీ అని నాయకులు అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే తరగని నువ్వు ఎప్పుడు ఎరగని ఘనత మా ఆల అని ఎమ్మెల్యే మాట్లాడే ముందు విమర్శించే ముందు కాస్త చూసుకొని మాట్లాడాలని నాయకులు ఎమ్మెల్యేకు హితువు చెప్పారు. దేవరకద్ర అభివృద్ధి ప్రదాతః ఆల వేంకటేశ్వర రెడ్డి ని దుషా పదజాలంతో దూషించిన విమర్శించిన దేవరకద్ర ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని మరల గుర్తు చేస్తున్నామని నాయకులు అన్నారు. ప్రజలు నీకు ఒక్క అవకాశం ఇచ్చారు కనుక దేవరకద్ర అభివృద్ధికి నువు కృషి చెయ్ అంతే కాని ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెడుతూ విమర్శిస్తూ కాలం వెళ్లబోసుకోకు మిస్టర్ జీఎంఆర్ అని నాయకులు అన్నారు. ఈ సమాజంలో మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, మూడ కమిటీ మాజీ సభ్యులు కర్ణం రాజు, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, సింగిల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరాములు, సత్యం సాగర్, కొండల్, అడ్డు, హన్మిరెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.

ఫిర్యాదుదారులకు బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం,భరోసా కల్పించాలి:జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై09:**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదా రుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం,భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు,సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు.బుధవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీ కి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తు న్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 24లె7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు,పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి.ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని,ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై రాజు, పోలీసు సిబంది ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులను ఆగస్ట్ 15 లోగా పరిష్కరించాలి కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూలై 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) భూ భారతి** రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. భూత్పూర్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం లో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూత్పూర్ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 635 మంది భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా వాటిలో 310 మందికి నోటీసులు అందజేశామని తహశీల్దార్ వివరించారు. దరఖాస్తుల లో మిస్సింగ్ సర్వే నెంబర్ , సాదా బైనామా, తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కు వివరించారు తెలిపారు. దరఖాస్తులు విచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కిషన్, నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్ఐ వెంకటేష్, రెవిన్యూ సిబ్బంది, ఉన్నారు

## లబ్ధిదారులు చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి..

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ యాదవ్



**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్నవారికి ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ యాదవ్ కోరారు. బుధవారము మండల పరిధిలోనిచిన్న రాజమూర్ గ్రామానికి చెందిన కేశన్నల్ ఆంజనేయులు పసుపుల ఆంజనేయులు మక్తల్ వెంకటమ్మ, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, సూచన మేరకు సీఎంఆర్ చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి అధ్యక్షులు గోపాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేదరి శీను నత్తి కుర్మయ్య కావలి కృష్ణయ్య కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ లేబర్ కోడులను రద్దు చేయండి

**కార్మిక సమ్మె విజయవంతం..**


**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసము కార్మిక వర్గానికి బలిచే నాలుగవ లేబర్ కోడులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ కోరారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్ అసోసియేషన్ల పిలుపుమేరకు బుధవారము సార్వత్రికసమ్మె విజయవంతం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గానికి బలిచ్చే 4 లేబర్ కోడులను రద్దు చేయాలని. లేబర్ కోడ్స్ అమలకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన 2025 దేశవ్యాప్తంగా సార్వతీక సమ్మెకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకొని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ లేబర్ కోడులను ముందుకు తెచ్చి పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధంగా చేసింది. రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది ఈ లేబర్ కోడ్లు ట్రేడ్ యూనియన్లు ఉద్యోగుల కార్మికుల సంఘటత శక్తిని బలపరుస్తుంది యజమానుల సర్వీస్ కండిషన్లు మార్చాలనుకుంటే కార్మిక శాఖకు ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయవలసిన అవసరం లేదు. పారిశ్రామిక సంబంధాలు కోడ్ అమలు అయితే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థలు యజమానుల ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించవచ్చు కార్మికుల తమ యూనియన్ నాయకత్వంలో ఎన్నుకున్నందుకు కార్మికుల గల స్వేచ్ఛపై ఆకాంక్షలు విధిస్తూ ట్రేడ్ యూనియన్ లో ఏర్పాటు రిజిస్ట్రేషన్లు కఠినంతారంగా చేస్తున్నది కార్మికులు సాధ్యం కాకుండా ఆకాంక్షలు సామాజిక భద్రత కోడ్



అమలు ఉద్యోగు పొందే ఈపీఎఫ్ నుండి మినహాయింపు పొందేందుకు ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. అంటే ఈ కోడ్స్ అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేసే స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ షెడ్యూల్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోర్సు అనుమతించదు అనుమతించకపోవడం చాలా అన్యాయం యజమానుల ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐను బలపడుతున్నారు. ట్రేడ్ యూనియన్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు జేన్ దేవదానం టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోల వెంకటన్న బాలస్వామి నర్సింలు వెంకటయ్య వెంకట్ రాములు ఆశన్న కొండారెడ్డి కురుమయ్య బాలు కోల అంజన్నసీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు రైతు సంఘం నాయకులు ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు భవనిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు హమాలి కార్మికులు తదితరులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం జరిగింది.

# జై గురు దేవ్.. జై జై గురుదేవ్

**నాగర్ కర్నూల్ జులై 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మన భారతీయులు ఆషాఢ శుద్ధ పౌర్ణమిని గురు పౌర్ణమిగా గొప్పగా జరుపుకుంటారు. గురువులను గౌరవించుకోవడం తర తరాలుగా వస్తున్న ఆచారం. ఈ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపరంపర ఉన్న స్థలాలలో గొప్పగా వేడుకలనునిర్వహిస్తారు. నిజానికి గురు పౌర్ణమి రోజున మొదట తలవాల్సింది భక్తితోడ నిండార కొలవాల్సింది మహర్షి వేద వ్యాసుడిని. జ్ఞాన జ్యోతులను వెలిగించి లోకానికి విజ్ఞానాన్ని పంచిన గొప్ప మహర్షి ,దేవతలకు భక్తులకు ఆరాధ్య దైవము , గురుదేవుడు వేదవ్యాసుడు. ఆ గురుదేవుడకు శతకోటి వందనాలు బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా వ్యాసకర్త మండికారి బాలాజీ ప్రత్యేక కథనం. సాధు నర్సోజీ మహరాజ్ కీ జై నల్లమల ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన గొప్ప సాధు పుంగవులు నర్సోజీ మహరాజ్ అని రచయిత పండికారి బాలాజీ వివరించారు. స్వగ్రామంనాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ . వీరికి 110 సంవత్సరాల ఓ ముని పుంగవుడు శ్రీశైలంలో మంత్రోపదేశం చేశారు. దీనితో వీరు శ్రీ దత్తాత్రేయుడి భక్తుడిగా మారిపోయారు. వీరు అయోధ్యా వంటి పుణ్య క్షేత్రాలే కాకుండా ,కాశీ ,రామేశ్వరం ,కన్యాకుమారి క్షేత్రాలను దర్శించుకున్నారు. భూమిని తాకేటి జడ వెంట్రుకలతో ధగధగలాడే ముఖ వర్చస్సుతో గంభీరంగా అగుపించేవారు. శ్రీశైలం ఉత్తర ద్వారం అయిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రానికి కాలి నడకన తరచుగా వెళుతూ అక్కడ తపస్సు చేసుకునేవారు. అప్పుడు దట్టమైన అడవి ఉండటంచేత పులులు సైతం అక్కడికి వచ్చి నీళ్లు త్రాగి వెళ్ళేవి కానీ వీరు అలాగే నిశ్చలంగా కూర్చొని ఉండేవారు. సాధు నర్సోజీ మహరాజ్ కి రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరిగిపోసాగింది. వీరు తాడూరు గ్రామ శివారులో ఉన్న తన





పొలంలో శ్రీగురుదత్త పీఠాన్ని అలంకరించుకున్నారు. అక్కడకి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని సాయంత్రం వేళ దత్తాత్రేయుడిని , శివుడిని భజిస్తూ నిద్రచేసేవారు. దీనితో ఎంతోమందికి పిల్లలు కానివారికి పిల్లలు కావడం , వివాహాలు కానివారికి వివాహాలు కావడం ,గ్రహ దోషాలు ఉంటే పోవడం , భక్తులు నమ్ముకున్న వారి కుటుంబంలో ఆనందం వెల్లివిరియడంతో భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరగసాగింది. ఇలా గురువుగపై నమ్మకం భక్తి తెలంగాణ ప్రాంతమే కాకుండా కర్ణాటక రాష్ట్రంలో ఉన్న అనేక గ్రామాలకు పాకడంతో భక్తుల రాక పెరిగింది. అలాగే నమ్ముకున్న భక్తులు స్వామి వారిని వారి గ్రామాలకు పిలిపించుకుని ప్రత్యేక పూజలు చేయించేవారు. అదేవిధంగా నారాయణపేట పరిసర ప్రాంతాల్లో ఈ స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టించిన శ్రీ ఎల్లమ్మ తల్లి గుడులు ఉన్నాయని చరిత్ర ఆధారాలు ఉన్నాయి. శ్రీ సాధు నర్సోజీ మహరాజ్ దత్తలోకం వెళ్ళి మూడు దశాబ్దాలు గడిచినా నేటికి భక్తులు గురువు సమాధిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని పూజలు చేస్తున్నామని ప్రజలు భక్తులు పేర్కొన్నారు


## విద్యార్థులకు నోటు పుస్తకాలు.. పాఠశాలకు టీవీ వితరణ చేసిన కోన రాజశేఖర్..




**దేవరకద్ర జులై 9 ప్రజాజ్యోతి** మండలంలోని భవిత కేంద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంలో భాగంగా సమగ్ర శిక్ష పథకం ద్వారా దివ్యాంగులు గల విద్యార్థులకు ఈ పాఠశాలలో బోధన జరుగుతుంది. ఈ విద్యార్థులకు బుధవారందేవరకద్ర భవిత కేంద్రంలో దివ్యాంగులు గల 15 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ఉచిత నోట్ బుక్స్ మరియు టీవీ వితరణ చేసిన కోన రాజశేఖర్ నా వంతు సహాయంగా పేద విద్యార్థులకు సహాయం చేస్తానని తెలియజేశారు. వాటి సహాయంతో విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని భవిత సెంటర్ ఐ ఆర్ పి టీచర్ అనురాధ వారి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు కూడా వారికి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి ఈ బలరాం జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ దేవరకద్ర కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే నాగేంద్రమ్మ ఎంఆర్సి సిబ్బంది చంద్రశేఖర్ గౌడ్ రాధిక శారద కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉద్యోగ ఉపాధ్యాయులకు డిఏ పిఆర్సి ప్రకటించాలి

డి కృష్ణయ్య



9 జులై 2025 ప్రజా జ్యోతి చిన్నంబావి మండల కేంద్రంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా దగడపల్లి. అమ్మాయి పల్లి .పెద్ద దగడ. పేద మార్ .తదితర గ్రామాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం పాఠశాలల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సర్దుబాటు ను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కోరారు చిన్నంబావి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను ఈ విద్య సంవత్సరం లోనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .అలాగే ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ లు పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ .ప్రధాన కార్యదర్శి శివ శంకర్ . కోశాధికారి డి బాలరాజ్ .రాము .గోవిందు. పవన్ కళ్యాణ్. రమేష్. శ్రీనివాసులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై09:**నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణ పై కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో సమీక్ష జరిపారు. కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు చేపట్టన్నారు.ఆయా పనులపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ( మురుగునీటి వ్యవస్థ) పనుల పై కలెక్టర్ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్,ఎంపీడీవో లతో సుదీర్ఘంగా చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్ తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి చిత్ర పటం ద్వారా కలెక్టర్ కు క్రుప్తంగా వివరించారు.అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగు నీటి నిల్వ కోసం పబ్లిక్ హెల్త్ ఈ ఈ కలెక్టర్ ను కోరగా, వెంటనే ప్రభుత్వ భూమిని చూపించాలని కలెక్టర్ కోస్గి తహాసిల్దార్ బక్క శ్రీనివాస్ ను ఆదేశించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ప్రస్తుత పట్టణ జనాభా కంటే రెండింతల రెట్టింపు జనాభా కు అనుగుణంగా చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ తెలిపారు. రూ.10.50 కోట్లతో



కోస్గి పట్టణ డంపింగ్ యార్డ్ కు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణ పనులు ఇంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో జంక్షన్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు. వాటితో పాటు రూ.37 కోట్ల తో చేపట్టే అప్రోచ్ రోడ్లు, మేజర్ లింక్ రోడ్స్, సీసీ, డ్రైనేజీల నిర్మాణాల గురించి కూడా కలెక్టర్ అధికారులతో చర్చించి టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన ప్రారంభింప చేయాలని,ఇదివరకే కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో శ్రీధర్, మేనేజర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బానిసత్వం లోకి నెట్టే 4 కార్మిక కోడ్ లు రద్దు చేయాలి








**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 09 జూలై ( ప్రజా జ్యోతి)** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయఆవంతం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ టి.యు.సి.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రం లో బుధవారం రోజు మున్సిపల్ పార్క్ నుండి పాత బస్టాండ్ వరకు భారీగా ప్రదర్శన నిర్వహించి రాస్తా రోకో చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంస్థలను ప్రైవేటు అప్ప చెప్పవద్దు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి, 282 జీ ఓ వెంటనే రద్దు చేయాలి పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి పెట్టుబడిదారులకు ఊడిగం కాస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో నశించాలి. అసంఘటిత రంగ కార్మికులకి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలి నాలుగు లేబర్ కోడ్స్ అమలవడం వల్ల కార్మికులందరికీ సంఘం పెట్టుకున్న స్వేచ్ఛ ఉండదు. జీతం పెంచమని అడిగే హక్కు ఉండదు, ఉద్యోగ భద్రత ఉండదు. సంఘాలని లేకుండా రద్దు చేస్తారు స్వేచ్ఛ అనేది ఉండదు, సెలవులు లేవు కావున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు చేస్తున్నది కార్మికుల శ్రమని దోచుకుంటూ జలగల్లాగా రక్తాన్ని పీలుస్తున్న పరిస్థితి ఉంది అదనంగా పనిచేయించుకున్న వాటికి తగ్గట్టుగా ఓటీలు కట్టించటం లేదు పని గంటలు పెంచి కార్మికుల రక్తాన్ని పీల్చే విధంగా కొత్త చట్టాలని తెస్తున్నారు. కావున దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతంగా నిర్వహించటం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న వారు టియుసిఐ జిల్లా నాయకులు నర్సింహ, ఆషా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి అధ్యక్షత వహించారు.మున్సిపల్ యూనియన్ నాయకులు సాయిలు, వి ఆర్ ఎ ల సంఘం జిల్లా అధ్య క్షులు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు బాలప్ప అంగన్వాడీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకుర్ గ్రామ శివారులో ఉన్న త పవన్ పాఠశాలలో బుధవారము ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏబీవీపీ జెండాను ఎగరవేశారు. తదుపరి ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ సాయినాథ్ మాట్లాడుతూ 77 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న విద్యార్థి పరిషత్ ఏదైనా ఉంది అంటే అది కేవలం అఖిలభారత విద్యార్థి పరిషత్ మాత్రమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజలు..





**దేవరకద్ర జులై 9 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో బుధవారము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం జోరుగా లబ్ధిదారులు అధికారులు కలిసి భూమి పూజలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసమై లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీలు కూడా అందజేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ అధికారి రాము తెలిపారు. నిర్మాణం పనులు మాత్రం చకచక జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కొరకే పోలీస్ 'షి టీమ్స్'

**లి ఏలాంటి వేదింపులకు గురైన 8712670312 కాల్ చేయండి**




**గద్వాల జూలై 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మనోపాడు నందు షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని మరియు షీ టీం సభ్యులు ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షి టీమ్ ఆద్వర్యంలో అవగాహాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థినీలకు అసలు షీ టీం అంటే ఏంటో?గుడ్ టచ్ బాడ్ టచ్, ఇవేటేసింగ్, ర్యాగింగ్, హారాసెమెంట్, మొబైలలో ఇంస్టాగ్రామ్ చాటింగ్ ద్వారా ట్రాప్పింగ్ లాంటి అంశం పై అవగాహనా కల్పించారు. స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు. అలాగే మహిళలు,బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ శివ ప్రసాద్, షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సర్వేయర్ల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి (ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):** జులై 27న నిర్వహించబోయే లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. లైసెన్సుడు సర్వేయర్లకు సంబంధించి జిల్లాల్లో మొదటి విడతలో శిక్షణ పొందుతున్న వారికి పరీక్షల నిర్వహణ గురించి సీసీఎల్ఏ లోకేష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జులై 27న నిర్వహించబోయే లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జులై 15వ తేదీ లోపు పరీక్ష కేంద్రం వివరాలు సిద్ధం చేసి సీసీఎల్ ఏ కు పంపాలని సూచించారు. వనపర్తి జిల్లాలో మొదటి దశ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు 112 మంది ని కేటాయించడం జరిగిందని చెప్పారు. 27వ తేదీ నాడు వీరికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు థియరీ పరీక్ష ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించి పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏడి సర్వేయర్ బాలకృష్ణ, ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గాంధీభవన్ లో ప్రత్యేక సమావేశం

ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యేకు బాధ్యతలు

-నల్గొండ జిల్లా నేతలతో భేటీ అయిన సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 09:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి ఎస్ ఎ,సంపత్ కుమార్ కి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పడంతో నల్గొండ ఇంచార్జీ గా బాధ్యతలు చేపట్టిన రెండవ రోజునే దూకుడు పెంచిన సంపత్ కుమార్,గత రెండు రోజుల క్రితమే ఉమ్మడి నల్గొండ జిల్లాకి పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఇంచార్జీ గా ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సంపత్ కుమార్ ని నియమించడం జరిగింది. ఆ బాధ్యతలు కుమార్ ఉమ్మడి నల్గొండ జిల్లాకి చెందిన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.వారి నుంచి అన్ని నియోజక వర్గాలు కొత్తగా ఏర్పాటైన జిల్లాలు వాటిలోని మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వివరాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట భువనగిరి, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు శ్రీనివాస్ రావు,నూతి సత్యనారాయణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, ధన్వంతి తదితరులు ఉన్నారు.

## నంచర్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 9:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలో నంచర్ల గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ నవీన్ డిపిఎం రామమూర్తి కరుణాకర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ ముఖ్య అతిథులుగా హాజరై అనంతరం రాష్ట్ర డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడాలని 60 ఏళ్లు పైబడిన మహిళలు 14 ఏళ్లు నిండిన కిశోర బాలికలు సంఘాలుగా ఏర్పడి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులు శ్రీనిధి గ్రామ సంఘాలు వడ్డీ లేని రుణాలు తీసుకొని ఆర్థిక పురోగతి సాధించాలని కుటుంబ ఆర్థిక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం.నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వడ్డీ లేని రుణాలు మహిళలు ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించాలని సూచించారు.అలాగే రుణం తీసుకున్న సభ్యులు మరణిస్తే లోన్ బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అటువంటి బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలందరూ లక్షాధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం సునీత సీసీలు గోవిందమ్మ ఆంజనేయులు బాలమణి మంజుల బాలరాజ్ మహిళా సమైక్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెవెన్యూ అధికారిపై దాడి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ ఎంక్వయిరీ కొస్తే దాడుల

ఒక అధికారిపై ఇంకో అధికారి దాడి



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 09:**జోగులాంబ గద్వాల జిల్లాలో విధులకు ఆటంకం కలిగించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి గద్వాల తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ రామకృష్ణ విచారణకు వెళ్లిన అధికా రి విధులకు ఆటంకం కలిగించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ టీజీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల మండలం పరుమాల శివారులో గల పొలం సర్వే కోసం విచారణకు వెళ్లిన ఆర్ఐ రామకృష్ణను, ఇటిక్యాల హెడ్ కానిస్టేబుల్ జ్యోతిప్రకాష్ అతని కుమారుడుతో పాటు భార్య అడ్డుకొని విచారణకు ఎవరు పంపినారు నిన్ను అని అధికారిపై అసభ్యపదజాలంతో తిడుతూ విధులకు ఆటంకం కలిగించారు. ఇందుకు నిరసనగా మంగళవారం టీ జీ ఆర్ ఎస్ఏ ఆధ్వర్యంలో గద్వాల తహసీల్దార్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. విధులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకొని, రెవెన్యూ అధికారులకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

హాపుడమి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ వెంకటపతి రాజు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మెకు మా మద్దతు సంపూర్ణంగా ఉంటుందని వెంకటపతి రాజు అన్నారు. ఈ సందర్భంగా పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి జాతీయ సార్వత్రిక సమ్మె కేవలం కార్మిక,కర్షకుల కోసం మాత్రమే కాదని,ఈ సమ్మె అట్టడుగు పేద ప్రజలను 10 గంటల శ్రమ దోపిడి పని విధాన నుండి రక్షించడం కోసం అని మరియు డాక్టర్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి 8 గంటల పని విధానాన్ని అంతటా అమలు చేయడం కోసం అని ఉద్ఘాటించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రభుత్వాలు జీవో 282 ను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు వత్తసు పలుకుతూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రతి కార్మికుడికి ఏయే రంగాల్లో అయితే పనిచేస్తూ ఉన్నారో వాళ్లను పర్మినెంట్ చేస్తూ ఈ.ఎఫ్.పి.ఎఫ్, డి ఎ. లు ఇవ్వాలని దాంతో పాటు సింగరేణిలో పనిచేసేటువంటి ప్రతి కార్మికుడికి ఆరోగ్య భద్రత కల్పించి, వాళ్ల పిల్లలకు సరైన విద్య,వైద్యంను ప్రభుత్వం అందించాలన్నారు.

# అభివృద్ధితో ఆల వెంకటేశ్వర్ రెడ్డిది చెరగని ముద్ర

తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆలన్న.....
ఎమ్మెల్యే గారు ......బహిరంగ చర్చకు సిద్ధమా.......
జి.ఎం.ఆర్ గారు మీ మాట తీరు మార్చుకోండి.......
కాంగ్రెస్ నాయకులపై బి.ఆర్.ఎస్ నాయకుల ఫైర్....



**అడ్డాకుల, జూలై 9 (ప్రజా జ్యోతి)**దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిది చెరగని ముద్ర అని, ఈ విషయం గురించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా.... అని రైతు బంధు మాజీ మండల అధ్యక్షులు బొక్కల పల్లి తిరుపతిరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోద జయన్న గౌడ్ అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని తిరుపతి రెడ్డి ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభివృద్ధి విషయాల గురించి రెడ్డి తనకంటే సీనియర్ నాయకులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి పై తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదని, తన మాట తీరు మార్చుకోవాలని సూచించారు. ఊక చెట్టు వాగు పై చెక్ డ్యాములు నిర్మించి, రాష్ట్రంలోనే అత్యధిక చెక్ డ్యాలు నిర్మించిన ఎమ్మెల్యేగా ఆల నిలిచారని గుర్తు చేశారు. ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూనే అనేక అభివృద్ధి పనులు చేపట్టారనీ, వ్యవసాయ రంగాన్ని అగ్రభాగంలో నిలిపేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఉందని, నీ జీవితంలో ఎలాంటి ఉద్యమ చరిత్ర ఉందో ప్రజలకు వివరించాలని అన్నారు. అమలు గాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం తెచ్చుకున్న 18 నెలల కాలవ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు మినహాయించి ఏ పథకం సంపూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, దమ్ముంటే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, స్థానాలు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మద్దూరి జితేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, నాయకులు రమేష్ గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, కావలి కృష్ణయ్య, కదిరె శ్రీనివాస్ యాదవ్, బాలరాజు, డి. శ్రీనివాస్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, యాదయ్య, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రైతులకు రుణాల పై అవగాహన కల్పించాలి

నాబార్డు ఆధ్వర్యంలో ప్రాంతీయ ఋణ అవగాహన సదస్సు లో
సీజీఎం ఉదయ్ భాస్కర్




**మహబూబ్ నగర్ జూలై 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వ్యవసాయ మరియు వ్యవసాయేతర రుణాలపై బ్యాంకులకు, అనుబంధ సంస్థలకు బుధ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డు సీజీఎం ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు చాలా అందుబాటులో ఉన్నాయని రైతులకు వీటి మీద అవగాహన కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే సబ్సిడీ స్కీంస్ అన్ని రంగాల వారికి అనగా కూరగాయల సాగు, డ్రిప్పులు, డ్రోన్లు, సూక్ష్మ, చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు ఋణ సదుపాయం ఉందని సబ్సిడీ కూడా అందుబాటులో ఉందని వీటిపై అన్నీ బ్యాంకులకు అవగాహన కల్పించారు. అలాగే గవర్నమెంటు పథకాలైన పిఎంఈజిపి, పీ ఎం కుసుమ, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, పశు సంవర్ధకము, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, సోలార్ ఫెన్సింగ్ స్కీమ్ మరియు ఇతర స్కీమ్ లపై వచ్చే సబ్సిడీ గురించి బ్యాంకు రుణాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జనరల్ మేనేజర్ గణపతి, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే, యూబీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, జెడీ అగ్రికల్చర్ వెంకటేశ్, జేడీ ఎనిమల్ హస్బెన్డ్రీ మధుసూదన్ గౌడ్, జేడీ ఇండస్ట్రీస్ ప్రతాప్, మహబూబ్నగర్ డీసీసీబీ సీఈఓ పురుషోత్తమ రావ్, నాబార్డు ఏజీఎం ఆర్య రవీంద్రన్, మేనేజర్ పాండురంగ, ఏడీ ఫిషరీస్ రాధా రోహిణి, డీ ఆర్ డీ ఓ నరసిములు, ఎల్ డీ ఎం భాస్కర్, బ్యాంకు కంట్రోలర్స్ సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు, నాబార్డు ఏజీఎం షణ్ముఖా చారి మరియు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జులై 09ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.అనంతరం ఉయ్యాలవాడలో కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ కు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మండల మాజీ ప్రెసిడెంట్ కోటయ్య,మాజీ కౌన్సిలర్ లు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్దకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా సందర్శించి,తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు




**మల్దకల్ జూలై09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**బుధవారం మల్దకల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,స్టేషన్ పరిసరాలను,పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,రిసెప్షన్, స్టేషన్ రైటర్,టెక్ టీమ్,ఎస్ హెచ్ వో,మెన్ రెస్ట్ రూమ్,లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు.స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని,బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని,తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల పై,మాదాకా ద్రావయాలు పై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై నందికర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ మల్లురవిని కలిసిన పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు ప్రజా జ్యోతి జులై 09:** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి గారు గద్వాల్ పర్యటనలో భాగంగా బుధవారం పెబ్బేరు బైపాస్ లో ఎంపీ మల్లు రవిని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ మాజీ ఎంపీపీ రమణ భాను ప్రకాష్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్ మోతే రాములు ఆంజనేయులు యుగంధర్ రెడ్డి రణధీర్ రెడ్డి తాటికొండ కృష్ణ నరసింహనాయుడు శివ సాయి కే రాముడు వినయ్ డైరెక్టర్రాములు మహాదేవుడు వద్దే అంజిభాను తోమల పల్లె గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు శాఖాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్ ద్వారా కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న బిజెపి






**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 09:**సంఘటిత ప్రతిఘటన పోరాటాల ద్వారా బుద్ధి చెబుతాం సీఐటీయూ,ఏఐటీయూసీ టి యుసి ఐ,ఐయఫ్ టి యు లేబర్ కోడ్ ల ద్వారా కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన సమ్మెకు ముఖ్య అతిథిలుగా ఆయా సంఘ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి తీవ్ర ప్రతిఘటన పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేక పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. భారతదేశ చరిత్రలో నేడు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.29 కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామిక వివాదాల కోడ్,వేతనాల కోడ్ సామజిక భద్రత కోడ్ కార్మికుల పని ఆరోగ్యం ఉద్యోగ భద్రతకు సంబంధించిన కోడ్ లుగా మార్చారని విమర్శించారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా నియామకం తొలగింపు సంఘానికి ఏర్పాటు చేసుకునే హక్కు లేకపోవడం వంటి హక్కులపై ఉక్కు పాదం మోపారని కనీస వేతనాల కోడ్ ద్వారా మూడు చట్టాలను రద్దు చేసి రోజుకు178 రూపాలుగా మినిమం ఫ్లోర్ నిర్ణయించి నెలకు కేవలం 4628 రూపాయలతో కార్మికులను బిక్షగాలుగా మార్చారని విమర్శించారు.సామాజిక భద్రతా చట్టం ద్వారా 13 చట్టాలను రద్దుచేసి కార్మికుల భద్రత యాజమాన్యాలతో సంబంధం లేకుండా పెట్టుబడిదారుల దయ దక్షిణ్యాల మీద ఆధారపడే విధంగా చేశారని విమర్శించారు. కార్మికుల ఆరోగ్యం ఉపాధి పని పరిస్థితులను గాలికి వదిలేసి దోచుకోవడమే లక్ష్యంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై రుద్దారని విమర్శించారు.చికాగో అమరవీరుల స్ఫూర్తితో బ్రిటిష్ సామ్రాజవాదాన్ని ఎదిరించి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాపాడుకునేందుకు భారతదేశ ప్రభుత్వ నిర్బంధ అప్రకటిత ఎమర్జెన్సీ విధానాల వల్ల దేశంలో కార్మిక వర్గం సర్వం కోల్పోయి దేశ ఉత్పాదకత దిగజారే స్థితికి వచ్చిందని విమర్శించారు.సంపద సృష్టికర్తలకు విలువ ఇవ్వకుండా బడా బాబుల జోబులు నింపుతూ వారి ఎంగిలి మెతుకులు తినే నీచులకు కార్మిక వర్గం తగు రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్మిక చట్టాల వల్ల ఇష్టా రీతిలో కార్మిక వర్గాన్ని దోపిడీ చేసి వారి జీవన ప్రమాణాలను తగ్గించి వారి ఆయువును సైతం హరించే బిజెపి నిరంకుశ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశం యావత్ కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటన పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఒకవైపు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సన్నద్ధమవుతున్న నతరుణంలో రాష్ట్రంలో పని గంటలను పెంచుతూ 282 జీవో జారీ చేయడం కార్మిక వర్గాన్ని అవహేళన చేయడమే అని అన్నారు. పెట్టుబడిదారుల జెండావేరైనా అజెండా ఒకటే అని కార్మికులను దోచుకునే విధానాలలో మార్పులు లేదని కార్మిక వర్గ ఐక్య పోరాటాల ద్వారా వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి సుంకర ప్రభాకర్,ఏఐటీయూసీ ఆంజనేయులు టియుసి ఐ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ, ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం,కృష్ణ, ఏఐటీయూసీ ఎల్కూర్ రంగన్న,బి ఓ సి జిల్లా నాయకులు ప్రేమ రాజు, శేషన్న,ప్రైవేట్ స్కూల్ డ్రైవర్స్ బీచుపల్లి, పెయింటర్స్ సలీం,వివిధ సంఘాల నాయకులు బి ఆర్ఎస్వి కుర్వ పల్లయ్య గంజి పేట రాజు, బహుజన రాజ్య సమితి వినోద్ టీపీఫ్ నాగన్న, టియుసిఐ చింతరేవుల కృష్ణ,ప్రవీణ్ పిడిఎస్ యు హాలీమ్ పాషా,వినోద్, ఉప్పేర్,అంజి,ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిద్దయ్య రంగన్న,104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బీచుపల్లి ఓఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి,మున్సిపల్ సివిల్ సప్లైయూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శివ,మున్సిపల్ యూనియన్ శివ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ రవి ప్రభుత్వ పాఠశాలల కార్మికుల సంఘం రఘు వసతి గృహ కార్మికుల సంఘం శశికళ. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి జులై 9 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గం లో ఈ నెల 11న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యుడు మల్లురవి రూ 189 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి రాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొత్త గేట్ నుండి కల్వకుర్తి పట్టణానికి నాలుగు వరుసల రహదారి, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, వెల్దండ నుండి సిరసనగండ్లకు, కొత్త తండా నుంచి తలకొండపల్లి మార్గంలో రెండు వరసల రోడ్ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మాడుగుల మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి 220 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. పట్టణంలో మహిళా సంఘాలకు బ్యాంకు నుండి ఆరు కోట్ల రుణాలను అందజేసే కార్యక్రమాలు ఉంటాయని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు బాలాజీ సింగ్, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,నాయకులు ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ లలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ జూలై 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రెటరీలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం. లు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన వెబ్ఎక్స్, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, వన మహోత్సవం కార్యక్రమం కోసం గుంతలు వందకు వంద శాతం చేయాలన్నారు. ప్లాంటింగ్ కోసం సిద్ధంగా ఉంచాలని, పామ్ ఆయిల్ పంట ఏర్పాటు చేసేందుకు స్థలాలను అగ్రికల్చర్ అధికారులతో గుర్తించాలని, ఆయిల్ పామ్ పంట ఏర్పాటు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని, ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ పంట ఏర్పాటు చేయాలని, ఎంపిడిఓ లు మండల సమాఖ్య, గ్రామ సంఘం ల లో పాల్గొనాలన్నారు. గ్రామంలో శానిటేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలి. ఇందిరా మహిళ శక్తి సంబరాలు మూడు నియోజకవర్గాల వారిగా కళజాత చే డి.ఆర్.డి.ఓ. వారికి షెడ్యూలు ఇవ్వడం జరిగిందని, ఎంపిడిఓ లు కళజాతను సమన్వయంతో ఇందిరా మహిళ శక్తి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని. పెన్షన్లు, డెత్, స్పౌస్ కేసులు, పెర్మనెంట్ మైగ్రేషన్ వంటివి ఎప్పటికప్పుడు పరిశీలించి పెండింగ్ లో ఉండకుండా చూడాలని పంచాయతీ సెక్రెటరీలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 10,410 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అందులో ఐదు వేలు మాత్రమే మార్క్ ఔట్ అయ్యాయని, వందకు వంద శాతం మార్క్ ఔట్ చేసి బేస్మెంట్ పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి. ఎ. నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, డి.పి.ఓ. పార్థసారథి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం లు, పంచాయతీ సెక్రెటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిర్ధవర్ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

–అదనపు కలెక్టర్ కు వినతి రెవిన్యూ సిబ్బంది



**గద్వాల( ప్రజా జ్యోతి) జులై 09:మంగళవారం** గద్వాల మండల గిర్ధవర్ రామకృష్ణ పై దాడికి యత్నించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి గద్వాల అదనపు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# లేబర్ కోడులు రద్దు చేసేదాకా పోరాటం ఆగదు

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

**కల్వకుర్తి, జులై 9( ప్రజా జ్యోతి):** కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వడంతో ఈరోజు కల్వకుర్తి పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాలైనటువంటి ఎల్ఐసి భవన నిర్మాణ కార్మిక సంఘం ,ఆర్టీసీ ,ఎస్ డబ్ల్యు ఎఫ్ హమాలీ, అంగన్వాడి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ,హాస్టల్ వర్కర్స్, మిడ్ డే మీల్స్, మున్సిపల్ వర్కర్స్ మరియు తదితర కార్మిక సంఘాలన్నీ కల్వకుర్తి పట్టణంలో విధులు బహిష్కరించి సమ్మెలో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం ముందు టెంట్ వేసుకొని ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సమ్మెకు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ బందుకు పిలిపిస్తూ సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘం ఇతర ప్రజా సంఘాలన్నీ మద్దతు తెలిపారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మతోన్మాద బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ముఖ్యంగా 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతం గా అమలు చేస్తూ పెట్టుబడిదారులు కాంట్రాక్టర్ల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే ఈ నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని వెంటనే రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లు కాంట్రాక్టు ఎంప్లాయిస్ అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఒకవైపు సమ్మెకు మద్దతు ఇస్తూనే రోజుకు 10 గంటలు పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను దొడ్డి దారిన కార్మిక శాఖ చే జీవో విడుదల చేయించిందని ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కార్మిక వర్గంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు



చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఐసిఈయు-కల్వకుర్తి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి లక్ష్మణాచారి ,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య అంగన్వాడి కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు జానకమ్మ, ఉపాధ్యక్షురాలు శోభవతి, అలివేల, రైస్ మిల్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, నాయకురాలు సూర్య కళ, రఫిక, మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం నాయకురాలు శాంతమ్మ, నిర్మల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, శంకర్ ,పరశురాములు ,మునిసిపల్ యూనియన్ నాయకులు శ్రీశైలం, రమేష్, శ్రీనివాసులు ,చంద్రయ్య, వివోఏల సంఘం నాయకులు అంజయ్య, ఆర్టీసీ నాయకులు దేవయ్య, రాజబాబు, పరిపూర్ణం, మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి. బాల్రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ. మల్లయ్య, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. ఆంజనేయులు, సిఐటియు వంగూరు మండల కార్యదర్శి శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బోల్లెజగన్, తెలంగాణ ఉద్యమ నాయకులు కాస్గుల జంగయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య, నవ తెలంగాణ యాడ్స్ డివిజన్ ఇంచార్జి లక్క పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థుల కర్తవ్యం

-ఘనంగా ఎబివిపి 77వ,ఆవిర్భావ దినోత్సవం



**నాగర్ కర్నూల్ : జులై 09 (ప్రజా జ్యోతి)** మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులందరిపై బాధ్యత ఉందని,కావునా దేశం కోసం సైనికుల్లా పనిచేయాలని ఎబివిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కర్నాకర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించి రాంనగర్ కాలనీ లోని వివేకానంద విగ్రహం దగ్గర ఏబీవీపీ జెండా ఎగరవేయడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. కర్నాకర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 జులై 9న, ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు సమస్య వచ్చినా వేంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుందని,దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా 44 మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం తుపాకీ గుండుకు తమ గుండెను అడ్డుపెట్టి జాతీయ వాదం కోసం ఆర్ ఎస్ యూ గుండాలకు వ్యతిరేకంగా పోరాడి భరతమాత కాళ్ళ దగ్గర పుష్పాంజలి లాగా వాళ్ళ తలలను సమర్పించారని అన్నారు.ఇందిర గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎబివిపి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమం చేసిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు చనిపోతుంటే ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని బ్రతికి వుండి ఆకుపచ్చని తెలంగాణ హరిత తెలంగాణ చూడాలని,తెలంగాణకు హరితహారం పేరుతో ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడం జరిగిందని,అంతేకాదు ప్రతినిత్యం విద్యార్థులలో వుంటూ ఎటువంటి సమస్య వచ్చినా విద్యార్థి పరిషత్ పరిష్కారిస్తుందని అలాంటి విద్యార్థి పరిషత్ 77వ, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్,బంగారు బాబు, ప్రసాద్ కుమార్,మల్లేష్,కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్,జహీర్,మహిళా కార్యకర్తలు కీర్తన, కృష్ణవేణి,గాయత్రి,హరిత,శ్రీవాణి,ప్రియ,ప్రవళిక, భార్గవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలి

మండల విద్యాధికారి జనార్ధన్

పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 9:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలనే ఆంక్ష కలిగి ఉండాలని ఎంఈఓ జనార్ధన్ అన్నారు. బుధవారం నాడు గండీడ్ మండల పరిధిలో రుసుంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ యువకుడు చిట్యాల యాదగిరి అందించిన టై బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు విని,శ్రద్ధతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకుటై బెల్టులు అందించిన ప్రజాసేవకులు చిట్యాల యాదగిరిని అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడు చంద్రకాంత్ గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన జిల్లా పోలీసులు

-అభినందించిన జిల్లా ఎస్పీ





**నాగర్ కర్నూల్ : జులై 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెదురుపల్లి గ్రామానికి చెందిన వి.నరేందర్ కుమారుడు రిత్విక్ (3) బుధవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటు కనబడకుండా పోవడంతో రిత్విక్ తల్లిదండ్రులు వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తేవడంతో ఎస్పీ ఆదేశాల మేరకు వెల్దండ పోలీస్ సిబ్బంది గ్రామంలో ఉన్న అనుమానాస్పద వ్యక్తులను విచారించి, చుట్టుపక్కల పొలాల్లో వెతికి కేవలం మూడు గంటల్లోనే కేసును చేదించి సురక్షితంగా బాలుడు రిత్విక్ ను తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.ఈ కేసులో పాల్గొన్న కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డిని, వెల్దండ సిఐ విష్ణువర్ధన్, ఎస్సై కురుమూర్తి ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు.

# జర్నలిస్టులంతా ఒక్కటే

చిన్న పెద్ద పత్రికలంటూ తేడా లేదు

మా ఎమ్మెల్యే అండ దండలు అందరి కి వుంటాయి

పక్షం రోజుల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం....లేనిపక్షంలో జర్నలిస్టులకు అండగా దీక్షలో మేము కూర్చుంటాం

ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , కాంగ్రెస్ ముఖ్య నాయకులు సురేందర్ రెడ్డి ల హామీ

17 వ రోజు రిలే దీక్షలు విరమించిన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు




**మహబూబ్ నగర్ జూలై 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కాంగ్రెస్ పార్టీ కి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కి జర్నలిస్టులంతా సమానమేనని మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నేత మారేపల్లి సురేందర్ రెడ్డిలు అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ధర్నా చౌక్ లో బుధవారం జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న రిలే దీక్షల వద్దకు బుధ వారం ఎమ్మెల్యే తరపున కాంగ్రెస్ నాయకులు ముడా చైర్మన్ లక్ష్మణ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు సురేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి సెక్రెటరీ సిరాజ్ ఖాద్రి దీక్షా శిబిరానికి వచ్చారు. దీక్షలను విరివింపజేసేందుకు శిబిరం వద్దకు చేరుకుని ఎమ్మెల్యే ప్రతినిధులుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి దీక్షలు విరమింప జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఏ ఒక్కరి సొత్తు కాదని అన్నారు. మా ఎమ్మెల్యే దృష్టిలో చిన్న పెద్ద పత్రికలనే తేడాలు లేవన్నారు. మా ఎమ్మెల్యే అండా దండాలు అందరికి ఉంటాయన్నారు. జర్నలిస్టుల సమస్యలు పక్షం రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో జర్నలిస్టుల కు అండగా ఉండి జర్నలిస్టులు చేసే ఆందోళన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటామని నమ్మబలికారు. అంతకన్నా ముందు రోజు టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ నాయకులతో సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపి జర్నలిస్టుల డిమాండ్లను ఒప్పుకొని పరిష్కారం చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో జర్నలిస్టుల చర్చలు సఫలం అయ్యాయి. దీంతో జర్నలిస్టుల దీక్షలను విరమింపజేసేందుకు బుధవారం దీక్షా శిబిరం వద్దకు ఎమ్మెల్యే తరుపున ప్రతినిధులుగా మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నేత మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్యలు జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు పక్షం రోజుల్లో పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేతో స్థలాలు లేని జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని, మౌలాలి గుట్ట వద్ద పట్టాలు పొందిన జర్నలిస్టులకు ఇండ్ల తాళాలు ఇస్తామని , కోర్టు కేసులలో ఉన్న ఇరువురిని కూర్చోబెట్టి పరిష్కరిస్తామని, ఎస్వీఎస్ దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా ఉండి ఇల్లు నిర్మాణం చేయని వారికి ఎన్ఓసి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల ఇండ్ల విషయంలో రాజకీయం చేసిన వారిపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా మాట్లాడుకోలేని పరిస్థితి స్వేచ్ఛ హరించారని మండిపడ్డారు. నాడు జర్నలిస్టుల మధ్యల చిచ్చుపెట్టి నేడు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వెల్లడించినట్లు ఉందన్నారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ పాల్పడ్డారని మండిపడ్డారు. ఈ విచారణలో తాను కూడా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి ఉండేది కాదన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పి కొందరికి మాత్రమే ఇండ్లు కట్టించి ఇచ్చి, చిన్న పెద్ద పత్రికలంటూ తేడా చూపి జర్నలిస్టుల మధ్య గొడవ పెట్టి ఒకరినొకరు కోట్టు కునెట్టట్లు చేశారన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన విదానాలతో నేడు జర్నలిస్టులు రోడ్డున పడేటట్లు చేశారన్నారు. జర్నలిస్టుల సమస్యలు అన్నింటిని వారం పదిహేను రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాని జర్నలిస్టుల జాబితాలు, ఎస్వీఎస్ గుట్ట దగ్గర ఇల్లు నిర్మాణం చేయని వారికి ఎన్ఓసి పట్టాల కోసం జాబితా, మౌలాలి గుట్ట వద్ద పట్టాలు పొంది తాళం చేతులు రాని వారి జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఫౌండర్ మంగళగిరి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, మొయిజు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎండి రఫీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నాయకులు , రమాకాంత్ రెడ్డి , కటిక రవీందర్, సతీష్, కుమార్, సుందర చారి, ఎంవి వెంకటరమణ, ఆనంద్, రాఘవేందర్, నిరంజన్, రవి, మిట్టమీది బాలరాజ్ , జగదీష్, అఫ్రోజు, ఖాజా , కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నుండి సాగర్ కు కృష్ణమ్మ పరుగులు

-4 గేట్లు ఎత్తేసిన సధికారులు

**నాగర్ కర్నూల్ : జులై 09**ప్రజా జ్యోతి శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేయడంతో నాగార్జున సాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 531.40 అడుగులకు చేరింది.నీటి నిల్వ సామర్థ్యం 312 లు ఉండగా,ప్రస్తుతం 171 టీఎంసీలకు చేరింది.అటు శ్రీశైలంలో 4 గేట్లను 10 అడుగుల మేర ఎత్తివేసి 1.06 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,85,781 క్యూసెక్కుల నీరు వస్తోందని అధికారులు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్ నియామకం



**కల్వకుర్తి,జూలై 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణానికి చెందిన పిన్నంశెట్టి లక్ష్మణ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రీ గల శ్రీనివాసులు లక్ష్మన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మేదరి సామాజిక వర్గం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో వెనుకబడి ఉందని ఆయన ఆవేదన వ్యక్తులు చేశారు. మేదరి సంఘ సంక్షేమానికి శక్తివంతం లేకుండా పూర్తి చేస్తారని ఆయన పేర్కొన్నారు. తనకు రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం కల్పించేందుకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు జొర్రిగల శ్రీనివాస్ కు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలియజేసారు...

## కంటి సమస్యలను నిర్లక్ష్యం చెయ్యొద్దు

టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ ద్వారా ఉచిత కంటి వైద్య సేవలు

ఐదవరోజువిజయవంతమైన ఉచిత కంటి వైద్య సేవలు



**కల్వకుర్తి, జూలై 9 (ప్రజా జ్యోతి):** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కల్వ పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ఐదవరోజు వెయ్యి మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా 700 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు 35 మంది పేషెంట్లకు కంటి శు క్లాల సర్జరీకి ఎంపిక చేశామన్నారు 350 మందికి ఉచిత కంటి అద్దాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి కంటి చూపు ఒక కుటుంబాన్ని నడిపించే వెలుగుని నింపుతుందని ఈ మధ్యకాలంలో కంటి సర్జరీలు కంటి పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి ఉందన్నారు ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల మూలంగా కంటి వైద్య నిర్లక్ష్యం చేస్తున్నారని అదే ఉద్దేశంతో ప్రతి పేదవాడికి కంటి సమస్యను పరిష్కరించే సంకల్పంలో భాగంగానే ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు ఐదు రోజులుగా 4000 మందికి పైగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు 2900 మంది పైగా కంటి పరీక్షలునిర్వహించామన్నారు వారిలో 155 మంది పేషెంట్లకు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగిందన్నారు 1550 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు మరో రెండు రోజులు సమయం ఉందని ప్రతి ఒక్కరు ఈ కంటి పరీక్షలు చేయించుకోవాలని తమ కంటి సమస్యలను తొలగించుకునే ప్రయత్నం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డాక్టర్ అలెక్స్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్, శ్రీపతి రాజ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, రాఘవేంద్ర,శీను, నాగిళ్ల శివ, కళ్యాణ్, శంకర నేత్రాలయ సభ్యులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.